"కౌసల్యా సుప్రజా రామ! పూర్వా సంధ్యా ప్రవర్తతే" దూరంగా నంబి ఆచార్యులగారి ఇంట్లోంచి తెల్లవారుఝామున నాలుగున్నర గంటలకు శ్రీ వేంకటేశ్వరస్వామివారి సుప్రభాతం సన్నగా వినబడుతూంది.

పది ఇళ్ల అవతల మండువా లోగిలి పడమటి గదిలో పడుకున్న గంగాధరం తట్టుముట్టు లాడుతూ నిద్ర మంచం మీదనించి నిటారుగా లేచాడు. కళ్లు నలుముకున్నాడు. మనిషిలో పేరుకున్న భయంలాగ నల్లగా మసిపట్టి కోడిగుడ్డు లాంతరు గదిలో వెలుతురు వెదజల్లడానికి ప్రసవవేదన పడుతూంది. 'అప్పుడే తెల్లవార వస్తూంది' అనుకుంటూ నాలుగు పదుల నిండు వయస్సులో ఉన్న గంగాధరం గడపదాటి నట్టింటోకి వస్తూ మండిగం మొన తగిలి బోర్లా ముందుకు పడబోయాడు. గుండె బాగా గత్తర పడింది. భారీ దేహం నేలమీద వాలకుండా నిలదొక్కుకున్నాడు. 'ఈ వయస్సులో ఏ కాలో ఏ చెయ్యో నొచ్చితే, మంచం మీద మూడు అంకేవేసుకుని మూలగ వలసిందే' అనుకున్నాడు గుండెమీద అరిచేయి అదిమిపట్టుకుని.

నట్టింట్లో దీపం ఎప్పుడెప్పుడా అంటూ రెపరెపలాడుతూంది. భార్యను, పిల్లల్ని తట్టి లేపాడు. భార్య భాగ్యమ్మ నాలుగు అంగుళాల నోటిని ఆరు అంగుళాలుగా వెడల్పుచేస్తూ ఆవలించి, మెడలో మంగళసూత్రాన్ని కళ్లకద్దుకుని, నిద్రమంచంమీదనుంచి అడుగు నేల మీద మోపింది. పెళ్లీడుకి వచ్చిన పెద్దమ్మాయి, హైస్కూల్లో ఫోర్తుఫారం చదువుతూన్న అబ్బాయి, అక్షరాభ్యాసంచేయని కడగొట్టుపిల్లా — 'ఇంకా మాకు తెల్లవారలేదన్నట్లు ముసుగులు తన్నిపట్టుకొని మంచాలకు అంటుకుపోయారు. "అబ్బా! పొదురూ! ఏం పుట్టి మునిగిపోయిందని వాళ్లని అప్పుడే నిద్ర నుంచి లేపుతారు!" అంటూ భాగ్యమ్మ దీర్ఘంతీసింది. మారు మొగంతో గంగాధరం వీధి వాకిలి తలుపు తెరుచుకొని, ఎదురుగా ఉన్న పశువుల చావిట్లోకి వెళ్లాడు, కమతగాణ్ణి లేపడానికి.

చిమ్మచీకటి చిరచిరలాడుతూంది. నక్షత్రకాంతిని తమలో ఇముడ్చుకున్న నల్లని మేఘాలు సోమరిపోతుల్లా నిద్రపోతున్నాయి. గుట్టుచప్పుడుకాకట్టుగా గాలి వీస్తూంది.

వేపచెట్టు పక్కనున్న రాతిగాబు చెంతగా వెళుతూన్న గంగాధరానికి బుస్సున ఏదో లేచినట్టుగా తోచింది. భయంతో ఆయన శరీరం గగుర్పొడిచింది. అంతలోనే జిలిబిలి చీరలాగ జానుగా జారిపోతూన్న గోధుమవన్నె త్రాచు అల్లంత దూరాన కనబడింది. గంగాధరానికి జిహ్వ ఆడలేదు. కనురెప్పలు మూతపడలేదు. గడికాళ్లు పడ్డాయి. గుండెలో భయం గంప కొప్పులాగ విప్పుకొంది. బాటరీ లైటు తీసుకురానందుకు తనని తనే తిట్టుకున్నాడు. ఒకవేళ ఆ పాము తనని పగబట్టిందేమో నన్న భయం ఆయన మనస్సులో బెత్తెడు మందాన పడుతపడి, మెరమెరలాడిస్తున్నది.

నిట్టాడి చావట్లో దూలానికి ఏటవాలుగా వ్రేలాడదీసి ఉన్న బండిమీద పదిపుంల చెత్తను పాన్పుగా పరుచుకొని ఒళ్లు మరచి కుంభకర్ణుని వారసునిలా నిద్రపోతూన్న పాలేరు గంగాధరాన్ని అతి శ్రమమీద లేపాడు. "ఒరేయ్! గురకపోతా! ఊరంతటికి తెల్లవారినా నీకు తెల్లవారలేదు. లేచి, గొడ్లకాడ బాగుచేసి, త్వరగా ఇంట్లో పనులు చేసి అంబటి పొద్దుగాకముందే ఉత్తర పొలం వెళ్ళు. చేసులో నీళ్లు ఉన్నాయో లేవో చూసిరా. మొన్ననే గదా పిండివేసింది."

"అట్లాగే దొర!" అంటూ ఆ పాలేరు బండిదిగి, తలగుడ్డ చుట్టుకుని ఎడ్లకు మేతవెయ్యసాగాడు.

చిత్తం చీకటిగొప్పగా గంగాధరం బండిపోలుమీద అయిదు నిమిషాలపాటు చతికిలబడ్డాడు. పామును గురించే మనస్సులో ఆలోచనలు గిరికీలు తిరగ నారంభించాయి.

తూర్పు రేఖలు మెల్లగా వెలుగు లోకి వస్తున్నాయి. ఉషోదయం చీకటి రాజ్యానికి స్వస్తివాక్యం పలకబోతూంది.

గంగాధరం వీధి అరుగుమీద గొంతుక కూర్చుని మొహం కడుక్కుంటున్నాడు. అంతలో హఠాత్తుగా యాభై గజాల దూరంనుంచి ఒక్కెత్తుగా ఏడ్పులు వినవచ్చాయి. పై పంచెతో మొహం తుడుచుకుంటూ చెవులు చికిలీ చేసుకున్నాడు, ఆ ఏడ్పు ఏ ఇంట్లోంచి వస్తుందో వినడానికి. ఆమయ్యగారి హనుమయ్య ఆ దారి వెంట పోతూంటే ఏమిటని ఆదుర్దాగా ప్రశ్నించాడు గంగాధరం.

"మన రామసుబ్బయ్య తెల్లారగట్ట పోయాడుగా! గుండె జబ్బంట" అన్నాడు హనుమయ్య ముల్లుగర్ర చేతబట్టుకొని పొలం వెళ్లుతూ.

"శివ శివా!" అనుకున్నాడు గంగాధరం. 'చెట్టంత మనిషి తెల్లవారేపాటికి చెప్పాపెట్టాకుండా హరీ అన్నాడు. ఏం లోకం? ఏం బ్రతుకులు? ఏక్షణంలో ఏం వస్తుందో ఆ ఒక్క ఏడుకొండల వాడికి తప్ప మరో

> అన్ని ఉన్నవాడే రకరకాల భయాలమధ్య నలిగి బ్రతుకుతుంటాడు. ఆస్తి, డబ్బు మనిషికి సుఖం ఇస్తాయనుకోవడం భ్రమ. పైకి సుఖమయ జీవితాల్ని గడుపుతున్నట్లు కనిపించేవారు సదా భయాలతో, మృత్యుముఖంలో జీవిస్తుంటారు. మానసికంగా శాంతి లభించాలంటే ఒక్కటే మార్గం. అది సాధించినవాడు, సాధించిననాడు పూర్ణపురుషుడే.

ప్రాణికి తెలియదుగదా!' అనుకున్నాడు గంగాధరం వేదాంతపరంగా. మరుక్షణంలోనే ఆయన మనస్సులో ఈతముల్లు చువ్వున గుచ్చుకుంది. రామసుబ్బయ్య తనకు ప్రామిసరీ నోటుమీద మూడు వేల రూపాయలు అప్పుగా ఇవ్వాలి. దానికి ధూవుడు అయిసం కూడా లేదు. ఆ స్ఫురణ మనస్సులో మెదలగానే గంగాధరం గుండెలో భయం బరువుగా ప్రవేశించింది. రామసుబ్బయ్య కొడుకు వట్టి అంవుదోళ్ల వెధవ! తన బాకీ తీర్చగలడా? మళ్లీ తిరిగి నోటు వ్రాస్తాడా? కోర్టుకెక్కాలేమో! ప్లీడర్లూ, ప్లీడరు గుమస్తాలు, వాయిదాలు, బోనుఎక్కటాలు, సాక్ష్యాలు అడ్డపరీక్షలు . . . ఏమిటో, అప్పుపెట్టి అరికాళ్లను అడుసులో ఇరికించడం!

సూర్యోదయమైంది.

ఓ గుక్కెడు కాఫీ త్రాగి గంగాధరం ఇంటి వసారాలో పనిలేక పచార్లుచేస్తుండగా, మిత్రుడు వెంకటకృష్ణయ్య చిరునవ్వునే మొహంగా మార్చుకొని వచ్చాడు. మిత్రుణ్ణి ఆప్యాయంగా ఆహ్వానించి కొయ్యకుర్చీలో కూర్చుండబెట్టాడు.

ఇంటి ముందున్న మెట్ట తామర పువ్వులపై బాలభానుని లేత ఎర్రని కిరణాలు పడుతూండగా ఆ పువ్వులు కెంపుల్లా మెరుస్తూ సౌందర్య శోభను ఇబ్బడి ముబ్బడి చేస్తున్నాయి.

కుశలప్రశ్నల్లో, లోకాభిరామాయణంలో ఓ అయిదు నిమిషాల కాలాన్ని దొర్లించి, మజ్జిగకోసం తెచ్చిన ముంతను బయటపెట్టాడు వెంకటకృష్ణయ్య కొండంత ఆశతో. "మా రెండో అమ్మాయి పెళ్లి కుదిరింది. ఈ మాసం మూడో పాదంలో పెళ్ళి. ఓ అయిదు వేలు అప్పుగా ఇచ్చావంటే, నీ పేరు మీదుగా అమ్మాయి ఓ ఇంటికి ఇల్లాలవుతుంది."

గంగాధరం గుండె గతుక్కుమన్నది. స్నేహంమీద అప్పుఇవ్వాలని ఉంది. కాని రామసుబ్బయ్యలాగానే వెంకటకృష్ణయ్య కూడా గుటుక్కుమంటే! ఆ బాకీ ఎవరు తీరుస్తారు? భార్య తీర్చాలి. ఆవిడకది సాధ్యమా?

"అరే! నిన్ననే వర్జీనియా పొగాకు వ్యాపారస్థుంకిచ్చానే! ఇప్పుడు నాదగ్గిర పైకమేమీలేదు. మరోచోట చూసుకో వెంకటక్రిష్ణయ్యా!" అన్నాడు గంగాధరం తెచ్చికోలు చిరునవ్వుతో.

యలమంచిలి ఇందిర


ప్రపంచపు అత్యద్భుతమైన
గృహ సినిమా వినోదాన్ని పొందండి




మీ అభిమాన ఫిలింతారలు రంగురంగులలో, శృంగారంలో, హాస్యంలో, పోరాటంలో, సినిమాలలో వలె కదలుతూ, నాట్యం చేస్తూండే దృశ్యాలను ప్రదర్శించి ఆనందించండి. 6'×5' తెరమీద ఎలెక్ట్రిసిటీతోగాని, టార్చితోగాని అన్ని సంతలలోను, ఎగ్జిబిషన్లలోను చూడవచ్చును. బ్రహ్మాండంగా డబ్బు గడించండి, లేక ఇంటివద్ద మిత్రులను, కుటుంబాన్ని ఆనందింపచెయ్యండి. 100 అడుగుల ఉచిత ఫిలింస్క్రీను, ఫిలింలిస్టుతో సూపర్‌స్పెషల్ ప్రొజెక్టర్ వెల రు. 45/- లు. పోస్టేజి, ప్యాకింగు రు. 6—50-లు. 100 అడుగుల అదనపు ఫిలిం రు. 10/-లు. గొప్ప గిరాకీ. నేడే ఆర్డరివ్వండి.

**HOLLYWOOD CINEMA CORP. (Regd.)**
**Kalyanpura, Delhi-6.**

# బ్రతుకు భయం!



వెంకట కృష్ణయ్య [illegible] భారంగా నిట్టూర్పు విడుస్తూ వెళ్లాడు.

ఆ తరవాత పావుగంటసేపు పశ్చాత్తాప పడ్డాడు గంగాధరం, ఆ మిత్రుని ఎదుట [illegible] ఓ బొంకు బొంకినందుకు.

ఆ ఉదయం ఎనిమిది గంటలకు వీధి అరుగుమీద పక్కింటి వరంధామయ్యతో 'లోకాభిరామం శ్రీరామం' మాట్లాడుతూ కూర్చున్నప్పుడు — ఆ ఊరి షావుకారు దలపతి ఇంట్లో క్రితంరాత్రి దొంగలుపడి నాలుగువేల రూపాయలు రొక్కము, పదివేలు చేసే బంగారు నగకట్లు తీసుకుపోయినట్టు గంగాధరానికి తెలియ వచ్చింది. మనిషి అంతా, బెగడువడిపోయి, సత్వరం ఇంట్లోకి వెళ్లి, పడమటి గదిలో ఉన్న ఇనపభోషాణం తెరిచి, అందులో ఉన్న పదిహేనువేల రూపాయల నగదును, ఇరవై వేల రూపాయల విలవచేసే నగలను చూసుకొని ఊపిరి పీల్చుకున్నాడు. అయినా మనస్సు మారుమూలల్లో దొంగల్ని గురించిన భీతి గుబులు గుబులుగానే ఉంది. 'ఈ రోజుల్లో ఉన్నవాడికి అష్టకష్టాలు! సంపాదించడం ఒక ఎత్తు, దాన్ని కాపాడుకోవడం అంతకు రెట్టింపైన మరో ఎత్తు!' అనుకున్నాడు గంగాధరం.

ఆ పగలు పది గంటలకు గంగాధరం ఉబుసుపోక వరండాలో కూర్చుని కవ్వంతాడు పేమురూంతగా, వంటపని పూర్తిచేసుకొని [illegible] [illegible]

## ఓకే

కొంచెం ఆంగ్ల భాషతో పరిచయమైన పిల్లవాని దగ్గిర్నుంచి పెద్దవాళ్లవరకూ 'ఓకే' అని పలుకుతూండటం నిత్య జీవితంలో వింటూనే ఉంటాము. 'సరే, అలాగే' అనే భావాన్ని వ్యక్తం చేసే పదం అది. అది ఆంగ్ల భాషలో ఏ విధంగా, ఎప్పుడు చేరబడిందో ఎవరికీ అర్థంకాదు కాని, దాని పుట్టుకకు చెందిన కథలుమాత్రం కొన్ని ప్రచారంలో ఉన్నాయి. యునైటెడ్ స్టేట్స్‌కు సప్తమాధ్యక్షుడుగా ఉండిన ఆండ్రూ జాక్సన్ అనే ఆయన 'ఆర్డర్స్ రికార్డెడ్' అనే దానికి పొడి అక్షరాలుగా ఓ. ఆర్. అని వ్రాసేవాడట. ఆయన దస్తూరీలో ఆర్ అనే అక్షరం కే గా కనిపించి ఉండవచ్చు. ఆయనకు వ్యతిరేక పక్షంలో వారు దానిని ఓ. కే. గా మార్చి ఆయనమీద వ్యంగ్య విమర్శలు విసురుతూ 'ఓకే' పదాన్ని ప్రచారంలోకి హాస్యంగా తెచ్చారనేది ఒక కథ.

అయితే ఈ విచిత్ర పదాన్ని రెడ్ ఇండియన్లు ఆంగ్ల భాషకు సమర్పించిన కానుక అని చెప్పవచ్చు. రెడ్ ఇండియన్ ప్రముఖుడు ఓల్డ్ కియోకక్ అనే ఆయన కాగితాలమీద ఓ.కే. అని పొడి అక్షరాల సంతకం చేసేవాడట. అయితే చోక్టా అనే తెగకు చెందిన ఇండియన్ల భాషలో 'ఓకే' అనే మాట ఉంది. ఆ మాటకు అర్థం: "అది అంతే. . . మరో దారి. లేదు దానికి"

ఈ నాడు ఆల్‌రైట్, కరెక్ట్ అనే మాటలకు పర్యాయపదంగా ఉపయోగ పడుతున్న ఈ 'ఓకే' పదం పుట్టుక ఎంత అగమ్యగోచరంగా ఉన్నప్పటికీ అది ఫ్రెంచి, జర్మని భాషల్లో కూడా చొరుకుపోవటమే విచిత్రం.

—మధు

భార్య భాగ్యమ్మ. కొడుకు కృష్ణమూర్తి స్కూలుకు వెళ్లాడు. కడగొట్టు పిల్ల అన్నం తిని ఆడుకోవటానికి ఎదరింటికి వెళ్లింది. పెద్దకూతురు నట్టింట్లో గడిమంచ పక్కన బల్లమీద పడుకొని ఏదో పుస్తకం చదువుకుంటూంది.

"ఈ ఏడైనా అమ్మాయికి పెళ్లి చేయకపోతే బాగుండదు. ఎక్కడేనా సంబంధాలు వెతుకుతున్నారా?" అన్నది భాగ్యమ్మ బాధ్యతాయుతంగా.

"ఏం? అప్పుడే దానికి పెళ్లీడు వచ్చిందా?" అన్నాడు గంగాధరం నారను పాయలుగా చీలుస్తూ.

"ఎందుకు రాలేదు! మొన్న ఏకాదశికి పదహారో ఏడు ప్రవేశించింది. మనం అంటే ముట్టనట్టు ఊరుకుంటే చివరకు మన పిల్లలే అదూ పదూ లేకుండా తయారవుతారు. మొన్న హెడ్‌మాస్టరుగారి అమ్మాయి ఎవడో కుర్రాణ్ణి లేవుకొని తెనాలి చేరిందట. ఆనక తలలు తలలు పట్టుకుంటేమాత్రం లాభమేమిటి? కాలం మండిపోతూన్నట్లే ఈ రోజుల్లో వయస్సులో ఉన్న ఆడపిల్లల మనస్సులు కూడా పెడ కోర్కెలతో మండిపోతున్నాయి. మనం జాగ్రత్త పడాలి."

గంగాధరం తాడు పేనడం ఆపివేసి, నిలువుకన్నులతో ఆలోచించసాగాడు. భార్య మాటల్లోని పచ్చి నిజం కాలు దువ్వుతూన్నట్టుగా తోచింది. పెద్దమ్మాయిని కేకవేశాడు. పరికిణీ, వోణిల శృంగార శోభలో వున్న జయలక్ష్మి గాభరాగా వచ్చింది. ఆమె చేతిలో ఓ పెక్కు పుస్తకం ఉంది, "కాలు జారిన కోమలి". ఆ పుస్తకం చూసి గంగాధరం గంగవెర్రులెత్తిపోయాడు. తల వాచేట్లు కూతుర్ని చివాట్లు పెట్టాడు. ఆ పుస్తకాన్ని నడిరోడ్డు మీదకు విసిరివేశాడు. ఏడు మల్లెపూల చిన్నదైన ఆ పిల్లకు ఏడుపు పడదోసుకువచ్చింది. ఆ పుస్తకం చదివినంతమాత్రాన తండ్రికి అంతకోపం ఎందుకు రావాలో ఆ కన్నె మనసుకు బోధపడలేదు. కూతురుకు వెంటనే సంబంధాలు చూడాలనీ, లేకుంటే పాడు పుస్తకాలు చదివి మనస్సును పాడుజేసుకుంటుందని, పరువు ప్రతిష్ఠలకు ముప్పుతెస్తుందని ఆలోచిస్తూ భయపడ్డాడు గంగాధరం.

పదకొండు గంటలకు వంటఇంట్లో గంగాధరం భోజనం చేస్తుండగా, ఇంటి కప్పుమీదనుంచి ఆయన కంచం పక్కనే ఓ బల్లి పడింది. భయంతో గంగాధరం పీటమీదనుంచి ఎగిరి ఎంగిలిచేత్తోనే రెండు గజాల ఇవతల చతికిల బడ్డాడు. ఆ బల్లే అన్నపు పళ్లెంలో పడితే ఇంకేమైనా ఉందా?

భాగ్యమ్మ భర్తలో భయోత్పాతానికి ఫక్కున నవ్వింది.

గంగాధరం ఆవిణ్ణి కసిరి కొప్పడ్డాడు. ఆ పైన ఆయన మనస్సు అన్నంపైకి మళ్లలేదు.

ఆ పొద్దుపోటున పాలేరు ఉత్తర పొలాన్నించివచ్చి, గంగాధరానికి ఫిర్యాదుచేశాడు: "పిండి వేసిన మనచేను లోని నీళ్లన్ని వెంకటప్పయ్య కొడుకులు వాళ్ల చేలోకి పెట్టుకుంటున్నారు దొరా! అదేమని అడ్డుపోతే నామీద తాసుపాముల్లా వచ్చారు. మీరు పొలం రావాలి."

వెంకటప్పయ్య కొడుకులు పోట్లగిత్తల్లాంటి యువకులు. పొగరుబోతు తనానికి ఊళ్లో పెట్టింది పేరు. వాళ్లతో పోరు పదిరకాలుగా ప్రమాదం. "వాళ్ల పాపాన వాళ్లే పోతారు!' అనుకున్నాడు గంగారం.

"సరే, నువ్వెళ్లు, నేను వెంకటప్పయ్యతో చెబుతానులే" అన్నాడు గంగాధరం ఏమీచెయ్యలేక.

పాలేరు గొడ్లచావట్లోకి వెళ్లాడు చిన్నమొహం చేసుకొని. వెంకటప్పయ్య కొడుకుల్ని చూస్తే తమ దొరవారికి అంత భయమెందుకో వాడికర్థం కాలేదు.

సాయంత్రం మూడున్నర గంటలకు గంగాధరం పెరట్లో జామచెట్టుకింద పడకకుర్చీలో కూర్చుని అకారణంగా మూడు తుమ్ములు తుమ్మాడు. ఒళ్లంతా ఝల్లుమంది. కళ్లల్లో నీళ్లు గుండ్రంగా తిరిగాయి. ముక్కులో తేమ జవజవలాడింది. పై పంచతో ముక్కు మూడుసార్లు తుడుచుకున్నాడు. అంతలోనే తెండుపడిపోయాడు. ఆయనకు జలుబంటే మహా భయం. సామాన్యంగా జలుబుచేయదు. చేస్తే ఆరు మాసాలదాకా వదలదు. తద్వారా ఎన్నో జబ్బులు శరీరంలో చోటుచేసుకుంటాయనీ, అన్ని జబ్బులకంటే జలుబు మహా ప్రమాదకరమైందని ఆయన నమ్మకం.

ఆ మరుసంజె వేళ మొగసాలలో గంగాధరం ఎడ్లకు జనపకట్టె వేస్తూండగా, ఎవరో కుర్రవాడు వచ్చి, "మీ అబ్బాయి కృష్ణమూర్తి పట్నం కాలవలో ఈత కొడుతున్నాడు" అని చెప్పాడు. ఆ మాటలు వినినేసరికి ఆయనకు తరతరపుట్టింది. పరుగు పరుగున పట్నం కాలవ రేవు దగ్గిరికి వెళ్లాడు. కాలవ అంచులు దీరా పరవళ్లు దొక్కుతూ గంభీరంగా ప్రవహిస్తూంది. కాలవ మధ్యలో ఉన్నాడు కృష్ణమూర్తి. తండ్రిని చూడగానే నాడి ప్రాణాలు సహం గాలిలో లీనమైనాయి. మిగతా సహం ప్రాణాల్ని గుప్పెట్లో పెట్టుకొని కాలవ నీళ్లల్లో మునిగాడు.

"ఒరేయ్! కృష్ణా! బయటకు రారా! మునిగిపోతావురా!" అంటూ గంగాధరం ఆదుర్దాకొద్దీ కేకలు పెట్టసాగాడు ఒడ్డున నిలబడి.

తను ఒడ్డుకువస్తే తండ్రి తంతాడనే భయం ఓ వెంపనా, నీళ్లల్లో మునిగిపోతే ఛస్తాననే భయం మరో వెంపనా కలిగి, ఏమీ తోచనివాడై కృష్ణమూర్తి నీళ్లపై కాళ్లూ చేతులూ ఆడిస్తూనే అలిసిపోసాగాడు.

గంగాధరంలో భయం ఉష్ణోగ్రతకు పాదరసంలా పైకి ఎక్కిపోతూంది. తనని చూసి భయపడే వాడు ఒడ్డుకు రావడంలేదని గ్రహించి, బ్రతిమాలాడు. చేయిచేసుకోనని, పల్లెత్తుమాట అనని హామీ ఇచ్చాక కృష్ణమూర్తి ఒడ్డుకు చేరాడు. కాని ఆయన మనస్సులో భయం సద్దుమణగలేదు.

ఆ రాత్రి భోజనంచేశాక ఓ పావుగంటసేపు పెద్ద బజారు అరుగులమీద కూర్చోడానికి అలవాటుపొప్పున గంగాధరం బయలుదేరాడు. ఎనిమిది గంటలవుతూంది. ఆ గొంది మొగదల ఇంటివీధి వాకిట్లో నిలబడి వడ్ల వ్యాపారి వెంచయ్య భార్య గంగాధరంకేసి వలపులకి వమ నలతో చూస్తూ, గాజుల్ని గలగలా ఆడించింది. ఆయన గుండె కలుక్కుమంది. వలపు వెర్రితో ఆమె ఎప్పుడు తలవాకిట్లోనే కాపరంజేస్తూ ఉంటుందని ఊళ్లో అందరికి తెలుసు. ఆమె చరిత్ర నీతి నియమాలతో కూడినట్టిది కాదు. అట్లాంటి ఆమె తనపై కన్నువేసి, మనకొల్పుకోవడానికి కాలుదువ్వుతూన్నదని గంగాధరం ఇట్టే పసికట్టాడు. అందుచేతనే ఆయనలో భయం అధికమైంది. పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ, తలవంచుకుని చకచకా ముందుకు పోయాడు.

రథశాల దగ్గిర అరుగుమీదికి చేరాడు గంగాధరం. అప్పటికే అక్కడ రైతులు పదిమంది దాకా కూడి కబుర్లు చెప్పుకుంటున్నారు.

పంచాయతీబోర్డు వీధి దీపాలు ఆ గ్రామ పరిపాలన ఎంత యద్వా తద్వాగా ఉన్నదో చెప్పక చెబుతున్నాయి.

"రేపో మాపో మళ్లీ ప్రొక్యూరుమెంటువాళ్లు వస్తారంటగా! గింజ మిగలకుండా ధాన్యాన్ని వసూలు చేసుకుపోతారంట! ఎక్కడో కరువొచ్చిపడిందంట" అన్నాడు భూషయ్య చీకట్లో కొరివిలాగ చుట్టను పీలుస్తూ.

"అవును. నేనూ విన్నాను" అన్నాడు చంద్రయ్య వత్తాసుగా.

ఆ మాటలు గంగాధరం విన్నాడు. గుండెలో భయం దట్టంగా తెర కట్టింది. ఇంకా తన ధాన్యపు కొట్టులో గాని, ఇంటిముందు మెల్లాలో కట్టిన పురిలోగాని దాదాపు రెండువందల బస్తాలదాకా వడ్లు ఉన్నాయి. గవర్నమెంటు ఇచ్చేరేటుకు, మార్కెటురేటుకు చమా